# జాంబవంతుని కథ

భూలోకమంతా అంధకారంగా ఉండేది. అప్పడు బ్రహ్మదేవుడు ఒక జ్యోతిని తయారుచేసి భూలోకానికి పంపుతాడు. జాంబవంతుడు నృత్యం చేస్తుండగా వచ్చిన చెమట నుండి ఒక అమ్మాయి పుడుతుంది. భూమికంటే తాను ముందు పుట్టాను కాబట్టి జాంబవంతుడు సృష్టిచేస్తానంటాడు. తర్వాత కలియుగంలో చమురులేని దీపాలుగా సూర్య చంద్రులు సృష్టించబడతారు. జాంబవంతుడు ఇద్దరు వనితలను పెళ్లి చేసుకుంటాడు. ఒకామె జగద్వీ మాత రెండవ ఆమె జగద్విదిత మాత. ఈ వృత్తాంతమే జాంబవంతుని కథ. ఈకథ చెప్పే వారు చిందుకులస్థులు. వీరు హరిజనుల వద్దకు వెళ్లి కథలు చెప్పి పారితోసికం తీసుకుంటారు. కొన్ని గ్రామాలకు కొందరు హక్కులు కలిగి ఉంటారు. ఐదు సంవత్సరములకొకసారి వెళ్లి కథ చెప్పి హరిజనులవద్ద పారితోషికం తెచ్చుకుంటారు.

తాతలనాటి నుండి ఈ కథ వంశపారంపర్యంగా వచ్చింది. గ్రంథస్తం కాలేదు. ఈ కథలోని పాత్రలు (1) జాంబవంతుడు (2) బ్రాహ్మణుడు (3) జగద్వీప మాత (4) జగద్వినుత మాత జాంబవంతుని రెండవ భార్య.

వాద్యాలు : ఒక తబలా, హార్మోణి (శృతి), డప్పలు రెండు, తాళాలు రెండు.

ఈ కథ చెప్ప బృందాలు వరంగల్ జిల్లాలో 250, మెదక్ జిల్లాల6 - 30, కరీంనగర్ జిల్లాలో - 12, నల్గొండ జిల్లాలో - 50 ప్రస్తుతానికి ఉన్నారు.